సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,14 జనవరి 2024 1

## మావుళ్ళమ్మ ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైనా ఉంటాయి

ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్



**భీమవరం,మేజర్ న్యూస్ :** భక్తుల ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరి పైన ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. అమ్మవారి 60 వ జాతర మహోత్సవాలను శనివారం ఆయన ప్రారంభించారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపి, అమ్మవారి గ్రామోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నీరుల్లి కూరగాయల పండ్ల వర్తక సంఘం, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో దేవదాయశాఖ సహకారంతో గత 60 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా ఈ ఉత్సవాలలో అమ్మవారిని దర్శించుకునేందుకు ఉభయ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు రావడం జరుగుతుందని, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కాగా భక్తుల కోసం ఆర్టీసీ శాఖ నుండి ప్రత్యేక బస్సులను కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కమిటీలు, పాలకవర్గం, అధికారులు సమిష్టి కృషితో ఉత్సవాలను గతంలో కంటే ఎక్కువగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వై భద్రాజీ, పాలకవర్గ చైర్మన్ మానేపల్లి నాగన్న బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు,ఏ ఎస్ రాజు, ఉత్సవ కమిటీ నాయకులు రామాయణం గోవిందు, కొప్పుల సత్తిబాబు, తూటారపు ఏడుకొండలు, రామాయణ సత్యనారాయణ, నరహరిశెట్టి అబ్బులు, రామాయణం శ్రీను, ఆకుల సోమన్న, కొప్పుల రాంబాబుధర్మ కర్తలు ముత్యాల వెంకట రామారావు,చెల్లంకి నాగ శేషగిరి,మావూరి సుందరరావు,రామాయణం సత్యనారాయణ,గోపిశెట్టి విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి





– జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**సంక్రాంతిపండుగ ప్రతి ఇంటా సిరిసంపదలు కురిపించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకుభోగి,సంక్రాంతి,కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ పండగను ఆనందంగా జరుపుకోవాలని, అందరికీ ఈ సంక్రాంతి శుభం కలిగించాలన్నారు.

రైతులు వేసిన పంటలు బాగాపండాలని ఆకాంక్షించారు.జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో ప్రజలం దరూ భాగస్వాములు కావాలన్నారు.

**ప్రతి ఒక్కరి జీవితంలో క్రొత్త వెలుగులు నింపాలి:** సంక్రాంతి పండుగ ఏలూరు జిల్లాలోని ప్రతి ఒక్కరి జీవితంలో క్రొత్త వెలుగులు నింపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.భోగభాగ్యాల ఈ సంక్రాంతి అందరి ఇంటా కలలపంట పండించాలని ఆమె ఆకాంక్షించారు.

## ఇంతకీ జనసేనకు ఎన్ని సీట్లు 'బాబు'

**ఏలూరు, నరసాపురం పార్లమెంటు పరిధిలో**
**అసెంబ్లీ అభ్యర్థులపై రెండు పార్టీల్లో ఉత్కంఠత!**

**ఏలూరు, సూర్యబ్యూరో:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లో గతంలో 15 అసెంబ్లీ నియోజకవర్గాలు,2 పార్లమెంటు స్థానాలు ఉండగా, ఇప్పుడు రాజమండ్రి పార్లమెంటు పరిధిలోకి గోపాలపురం, నిడదవోలు కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఆ మూడు పోను, కైకలూరు, నూజివీడు ఏలూరు పార్లమెంట్ పరిధిలో కి నూతనంగా వచ్చాయి. నరసాపురం పార్లమెంటు పరిధిలో 7అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పుడు టిడిపి ౹ జనసేన పార్టీలో పొత్తుపై స్పష్టత రాగా, బిజెపి కూడా ఈ కూటమిలోకి వస్తుందా? లేదా అని సందిగ్ధత మధ్య శనివారం రాత్రి అమరావతి లోని ఉండవల్లి లో గల చంద్రబాబు నివాసానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తొలిసారిగా వచ్చి సీట్లు, అభ్యర్థులు, ఉమ్మడి మేనిఫెస్టో పై సుదీర్ఘంగా తొలి దశ కసరత్తు చేశారు. వారితో పాటు జనసేన పిఏసి నెంబర్ నాదెండ్ల మనోహర్ కూడా ఉన్నారు. జనసేనకు గత ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఆధారంగా తాడేపల్లిగూడెం, భీమవరం, నరసాపురం, తణుకు నియోజకవర్గాలు కేటాయించాలని, లేకుంటే తణుకు మినహాయించి నర్సాపురం పార్లమెంటు పరిధిలో భీమవరం, నర్సాపురం, తాడేపల్లిగూడెం తప్పనిసరిగా జనసేనకు ఇవ్వాలని ఆ పార్టీ నేతలు కోరుతున్నారు. ఇక ఏలూరు పార్లమెంటు పరిధిలో కూడా జనసేన ౹ టిడిపి పొత్తులో చింతలపూడి, కైకలూరు స్థానాలపై కూడా జనసేన తాజాగా దృష్టి సారించినట్లు సమాచారం. ఒకవేళ కైకలూరు స్థానం మినహాయిస్తే పోలవరం సీటు జనసేన కోరే అవకాశాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. మొత్తం మీద ఏలూరు, నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గాల పరిధిలో 5 సీట్లు జనసేనకు కేటాయిస్తారా? అనే చర్చ రాజకీయ వర్గాలలో జరుగుతోంది. అయితే అతి త్వరలోనే దీనికి స్పష్టత రానుంది.

## విద్యార్ధికి జడ్.పి చైర్‌పర్సన్ సైకిల్ వితరణ



**పెదపాడు,మేజర్ న్యూస్:**పెదపాడు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీర అభిమాని సింగరెడ్డి బాలు హై స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. బాలుకి సైకిల్ లేకపోవడం గమనించిన జెడ్.పి చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ శనివారం బాలుడికి తన క్యాంప్ ఆఫీసులో సైకిల్‌ను బహూకరించారు.పార్టీలో ఏ కార్యకర్తకి ఇబ్బంది కలిగినా, ఏ ఆపద వచ్చినా భరోసాగా నేను వున్నాను అని ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు.

## చారిత్రాత్మకం సచివాలయ వ్యవస్థ

– ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



**చాట్రాయిమేజర్ న్యూస్:**గ్రామ సచివాలయ వ్యవస్థ చారిత్రాత్మకమైనదని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు కొనియాడారు. శనివారం చాట్రాయి మండలం తుమ్మగూడెం పోతనపల్లి గ్రామాలలో సచివాలయం నూతన భవనాలను ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 75ఏళ్ళ స్వతంత్ర భారతదేశంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను ప్రారంభించి ముఖ్యమంత్రి జగన్ నిరుపేదల ఇంటి ముంగిటకు సంక్షేమ పాలన అందించిన ఘనుడని కొనియాడారు. చాట్రాయి మండలంలో రూ.309 కోట్ల 21 లక్షల71వేల 353లను ప్రభుత్వ సంక్షేమ పథకాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఏపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, తుమ్మగూడెం గ్రామపంచాయతీ సర్పంచ్ మలుగుమాటి మారెమ్మ, ఎంపీటీసీ ఎంకయ్య, తుమ్మ గూడెం పిఏసిఎస్ చైర్పర్సన్ మాదాల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ రక్షణ ప్రచార మహోత్సవాల్లో డిప్యూటీ సీఎం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** దేవాదాయధర్మాదాయశాఖ నిర్వహణలో ధర్మ ప్రచార పరిషత్‌ఆధ్వర్యంలో ధర్మ ప్రచార మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ స్పష్టం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సుమారు 50 రోజులపాటు చేపట్టిన ధర్మ ప్రచార మహోత్సవంలో భాగంగా రెండో రోజు శనివారం బెజవాడ కనకదుర్గమ్మ ఖడ్గమాల సహిత కుంకుమార్చన సామూహిక పూజలు నిర్వహించారు. స్థానిక బలుసులమ్మ గుడి వద్ద సువిశాలమైన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ పందిళ్లలో ఈ పూజలు జరిగాయి. మంత్రి కొట్టు సత్యనారాయణ, సౌదని కుమారి దంపతులు పూజలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం టౌన్, రూరల్, పెంటపాడు మండలాల నుంచి వందలాది జంటలు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండాలని, అందరూ బాగుండాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ ఈ ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అర్చక అకాడమీ డైరెక్టర్ వేదాంతం రాజగోపాల చక్రవర్తి ఈ ధార్మిక మహోత్సవాలు విశిష్టతను తెలియజేశారు. 10 ప్రధాన ఆలయాలను ఒక చోటకు తీసుకువచ్చి విశేషమైన పూజలు నిర్వహించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదన్నారు. అటువంటి మహాభాగ్యం ఈ ప్రాంత ప్రజలకు దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ కల్పించడం అదృష్టమన్నారు. చెన్నా జనార్దన్ రావు, కనకదుర్గమ్మ దేవస్థానం ఈవో కె ఎస్ రామరావు, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, జిల్లా



వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఎఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, దర్శిపర్రు సొసైటీ చైర్మన్ గుండుమోగుల సాంబయ్య, వన్ టౌన్ కన్వీనర్ కొలుకులూరి ధర్మరాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బొద్దు సాయిబాబా, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, తాడేపల్లిగూడెం వైస్ ఎంపీపీలు సూర్పని రామకృష్ణ, కట్టా రంగబాబు, ఏఎంసీ డైరెక్టర్ లు నున్న శ్రీనాగలక్ష్మి, గార్లపాటి వీరకుమార్, బలుసులమ్మ గుడి దేవస్థానం చైర్మన్ కొట్టు అంజిబాబు, వట్టిపోలు రాము, ఆర్యవైశ్య మహిళా సంఘం పొన్నగంటి స్వర్ణకాంతి, ఆలపాటి అచ్చుతలక్ష్మి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి చెన్న నాగేంద్ర, ఆరుగొలను ఎంపీటీసీ నార్ని శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జిల్లా కలెక్టర్ సంక్రాంతి శుభాకాంక్షలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ సంక్రాంతి అని, ఇది పల్లెల పండుగ, రైతుల పండుగ, మన పాడిపంటల పండుగగా సంక్రాంతి నిలుస్తుం దన్నారు. తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్ళి, తమ కుటుంబ, సాంస్కృతిక మూలాలకు విలువనిచ్చే పెద్ద పండుగ సంక్రాంతి అని, భోగి మంటలు, రంగ వల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలి పటాల సందళ్ళు, రైతు లోగిళ్ళలో ధాన్యం రాసులు, పిండి వంటలు, బంధు మిత్రుల సందళ్ళతో కనువిందు చేసే మనందరి పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగతో జిల్లాలోని ప్రతి ఇంటిలో సిరులు వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆకాంక్షించారు.

## నూతన వ్యాపారానికి తోడ్పాటు నివ్వాలి

– మండలి చైర్మన్ మోషేన్ రాజు



**భీమవరంటౌన్, మేజర్ న్యూస్ :** నూతన వ్యాపార అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటును అందించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. జెపి రోడ్డులో జాజు మండి రెస్టారెంట్ అండ్ కేఫ్‌ను మండలి చైర్మన్ మోషేన్ రాజు, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రారంభించి మాట్లాడారు. అద్భుతమైన రుచుల కావాలంటే ముందుగా గుర్తుకు వచ్చే ప్రదేశం భీమవరం అని, మండి బిర్యానీలతో రెస్టారెంట్‌లు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అభిరుచులకు తగ్గట్టుగా రెస్టారెంట్ ఉండాలన్నారు.భూపతిరాజు విజయ రామరాజు, గౌతమ్ వర్మ, మనోజ్ వర్మ మాట్లాడుతూ మండి బిర్యానీలు మా ప్రత్యేకతలని, అన్ని రకాల బిర్యానీలు లభిస్తాయని, అందరూ వచ్చి రుచులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాదిరాజు సుబ్బరాజు, ఏఎస్‌రాజు,గొట్టుముక్కల వెంకటభీమరాజు, గొట్టుముక్కల సత్యనారయణ రాజు, సాగిరాజు వెంకట లక్ష్మీపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెయిర్ కటింగ్ సెలూన్ కానుకగా ఇచ్చిన రామ్మోహన్ నాయుడు



నర్సాపురం, మేజర్ న్యూస్ : కుల వృత్తులు చేసుకునే వారిని ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం స్థానిక స్టీమర్ రోడ్ లో బార్బర్ షాప్ నిర్వహించుకునే రాజోలు నరసింహమూర్తి షాపు పూర్తిగా పాడైపోవడంతో కొత్త బార్బర్ షాప్ చేయించి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా నాయుడు మాట్లాడుతూ నర్సాపురం నియోజకవర్గంలో ఎంతోమంది పేదలకు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సహకారం అందిస్తున్నామని,పేదలకు సేవలు అందించడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని అన్నారు. షాపును ప్రారంభించి నరసింహమూర్తికి కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కొవ్వలి ఫౌండేషన్ సభ్యులు, రామ్మోహన్ నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

## దేశానికే తలమానికంగా అంబేద్కర్ విగ్రహం

## 19న సిఎం జగన్‌చే విజయవాడలో ఆవిష్కరణ


– రాష్ట్ర ఎస్.సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్



**ఏలూరు,మేజర్ న్యూస్ :**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం దేశానికే తలమానికంగా నిలవనుందని రాష్ట్ర ఎస్ సి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్ర ఎస్ పి కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుమారు రూ.400 కోట్లతో విజయవాడ స్వరాజ్య మైదానంలో నిర్మించిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఈక్వాలిటీ ఆఫ్ లిబర్టీగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిందన్నారు. బడుగు, బలహీనవర్గాల వారు అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. విజయవాడకే సెంటరాఫ్ అట్రాక్షన్‌గా నిలిచే అంబేద్కర్ విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి ప్రతి ఒక్కరూ కుల, మత, పార్టీలకతీతంగా స్వచ్ఛందంగా తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.అంబేద్కర్ భావజాలంతో పరిపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్ అందరివాడైన అంబేద్కర్ స్మృతివనాన్ని అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశారన్నారు. ప్రతి ఒక్కరినీ ఆకర్షించేలా అంబేద్కర్ జీవిత చరిత్ర తెలిపే మ్యూజియం, మినీ థియేటర్, కన్వెన్షన్ సెంటర్, స్కై లైటింగ్, ఫౌంటెన్లు, లైబ్రరీ వంటి వాటితో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారన్నారు.ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ విగ్రహాన్ని ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమన్నారు. అటువంటి ఈ గొప్ప కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, కార్మికులు, మహిళలు, ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఈ నెల 19వ తేదీ వరకు అన్ని జిల్లాల్లో పండగ వాతావరణంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, వీటిలో రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి ఒక్కరూ పాల్గొనాలని విక్టర్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పొలిమేర హరికృష్ణ,మెండెం సంతోష్ కుమార్, మేతర అజయ్ బాబు,మత్తే బాబి జుజ్జువరపు రవి ప్రకాష్.గొల్ల కిరణ్, మధు.తదితర దళిత నాయకులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ వివాదం - పాలకొల్లులో ఉద్రిక్తత

టిడ్కో గృహాల వద్ద ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల బైఠాయింపు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:**పట్టణంలోశనివారంటిడ్కోగృహాలకు సంబంధించి, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లతాళాలనుఅందజేసే కార్యక్రమం, పాలకొల్లు మున్సిపల్‌కార్యాలయంలోశనివారం జరిగింది.ఈ నేపథ్యంలో పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామా నాయుడుకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది.దీంతో టిడిపి వైసిపి వర్గాల మధ్య తీవ్ర రగడ జరిగింది. ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వర్గీయులు ఎమ్మెల్యే నిమ్మలకు మాట్లాడే అవకాశం ఇవ్వాలంటూ,నేలపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే నిమ్మల కూడా నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు.టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఇళ్ల తాళాలను పంపిణీ చేసే కార్యక్రమం రసాభసగా మారింది. ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ సభకు అధ్యక్షత స్థానిక ఎమ్మెల్యేకు ఇవ్వాలని,కనీసం ఆయనకు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం ఏమిటంటూ ప్రశ్నించారు. ప్రోటోకాల్ పాటించకపోతే ఎలా అంటూ మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు చేతుల మీదుగా పట్టాల పంపిణీ చేశారు, కొందరికి తాళాలు ఇచ్చిన అనంతరం సభ నుండి ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజువెళ్లిపోయారు, పాలకొల్లు వైసిపి ఇన్చార్జి గుడాల గోపి లబ్ధిదారులకు వార్డు ఇన్చార్జ్‌ద్వారా తాళాలు పంపిణీ చేస్తామని చెప్పడంతోలబ్ధిదారులుకూడావెనుతిరిగారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, వైసిపి పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చందక సత్తిబాబు,మద్దచంద్రకళ,పెచ్చెట్టి కృష్ణాజి, పాలకొల్లు మండల వైసీపీ కన్వీనర్ విప్పర్తి ప్రభాకర్‌రావు,పెద్ద గోపురంట్రస్ట్‌బోర్డ్‌చైర్మన్ కోరాడ శ్రీనివాసరావుతదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
ఆదివారం
14 జనవరి 2024


# పేదలకు మానవతా స్వచ్ఛంద సంస్థ చేయూత



**భీమడోలు,మేజర్‌న్యూస్:** స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ శనివారం దాతలు మరియు సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు శాఖ అధ్యక్షులు వట్టి సుగుణాకర్ తెలిపారు. దుద్దే పూడి గ్రామం కేంద్రంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దాతలు, స్థానిక పాఠశాల పూర్వ విద్యార్థులైన షేక్ నాగూర్ బీ, ప్రసన్న, గుళ్ళ హర్ష లీల ల ఆర్థిక సహాయంతో 65 మంది వృద్ధులకు చలికాలం నేపథ్యంలో రగ్గులను గ్రామ సర్పంచ్ నీలం శ్రీనివాసరావు, ఎంపిటిసి. పి .శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. సంస్థ ఆధ్వర్యంలో భీమడోలు కు చెందిన సాయిరాం క్లాత్ స్టోర్ సౌజన్యంతో. ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నాలుగు కుటుంబాల వారికి బియ్యం, నిత్యావసర వస్తువులు, ఇతరాలతో పాటు దుస్తులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత సభ్యులు గుళ్ళ నూకరాజు, పచ్చా వెంకటేశ్వరరావు, పి కృష్ణారావు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు..

# మా సమస్యను తీర్చేది ఎవరు?



**భీమడోలు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె లో భాగంగా 33వ రోజైన శనివారం పాలకులకు సమర్పించేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని భీమడోలులో ప్రారంభించారు. తొలి సంతకాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు. చేశారు. సంక్రాంతి పండుగలో భాగంగా భోగి మంటలలో అంగన్వాడీలకు ఇచ్చిన షో కాజ్ పత్రాలు దగ్ధం చేయాలని కోరారు. సంక్రాంతి పండుగ అనంతరం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు అంగన్వాడి యూనియన్ నాయకులు రాజామణి, స్వర్ణ కుమారి, చల్లామణి తెలిపారు.

# అవినీతికి తావు లేకుండా ఏటిగట్టు అభివృద్ధి పనులు

## ప్రభుత్వ విప్ ముదునూరి

**నర్సాపురం,మేజర్‌న్యూస్:** అవినీతికిఅక్రమాలకుతావు లేకుండా పటిష్ఠంగా ఏటి గట్టు నిర్మాణం చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

ఏటి గట్టు పటిష్ట పనుల ఎటువంటి అపోహలకు పోవద్దని, ప్రతిపక్ష నేతల ఆరోపణలు అవాస్తమని ఆయన అన్నారు. పట్టణ పరిధిలో పొన్నపల్లి ఏటి గట్టు కుంగిన ప్రదేశంను శనివారం ఆయన అధికారులతో కలసిపరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రూ:26,కోట్లు నిధులతో చేపట్టిన ఏటిగట్టు పటిష్టపనులు60శాతం మాత్రమే జరిగాయని, ఇంకా 40 శాతం పనులు జరగవలసి ఉన్నాయని అన్నారు. ఇప్పటికి ఒక్క రూపాయి బిల్లు కూడా రాలేదన్నారు. పనులు పూర్తి కాకుండానే అవినీతి జరిగిందని కొంతమంది అనటం భావ్యం కాదనివారివిజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. వరదలు సమయంలో ఏటి గట్టు కోతకు గురై ప్రమాద బరితంగా ఉండటంతో అత్యవసర పనుల్లో భాగంగా యుద్ధ ప్రాతి పదికిన గట్టు పటిష్ట పనులు చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. 76 కి మీ నుండి 76.4 కిమీ వరకు 400మీటర్ల మేర వరద పోటును తట్టుకునే విధంగా ఏటి గట్టు ను పటిష్ఠం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ పనులకు అంచనా విలువ రూ: 26కోట్లు అని, ఇవి సరిపోక పోతే మరిన్నీ నిధులు సమకూర్చి ఏటి గట్టు ను మరింత పటిష్టంగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్ రోజుల్లో ప్రజలకు ఎటువంటి భయాందోళన లేకుండా కరకట్టపటిష్టపనులుపూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈపనుల్లో భాగంగ ఏటిగట్టుఇప్పటికీమూడుసార్లు కుంగిందని, గట్టుకుంగడంవల్ల వేసిన రాళ్లు సద్దుకుంటాయని వివరించారు. గట్టుకుంగినప్రదేశంలో60 అడుగుల కు పైగా లోతు ఉందని,లోతుకు తగ్గట్లుగా పటిష్ట పనులు చేపట్టి రీవిట్ మెంట్‌వాల్‌ను నిర్మించ నున్నట్లుఆయన వివరించారు. 60అడుగులు లోతు ను స్టెప్ స్టెప్‌లుగా పుడ్చుతు మెట్లు మాదిరిగా పని చేపడతారని ఆయన తెలిపారు. ఇదే ప్రాంతంలో ఇప్పటికీ



నాలుగు సార్లుగట్టు కుంగడం జరిగిందని, కుంగడం వల్ల రాళ్లు చదురు కుని గట్టు బలంగా ఉంటుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం అని, ప్రజలు మెప్పు పొందాలి అని గానీ పనిచేయటం లేదని ప్రజలుమెప్పుపొందాలి గాని ప్రతిపక్ష నేతలమెప్పుతనకుఅవసరం లేదన్నారు. ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. ఏ మంచి పని చేసినా ప్రతిపక్షాల మెప్పు పొందలేమన్నారు.

అదే పనిగా బురదజల్లేకార్యక్రమాలను పెట్టుకుంటారని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజుఅన్నారు. ఆయన వెంటమున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ, నర్సాపురం సొసైటీ అధ్యక్షులు షేక్ బుల్లి మస్తాన్,పార్టీపట్టణ అధ్యక్షులు భూసారపు జయప్రకాష్, రెడ్డప్ప దవేజి, మల్లాడి బుజ్జి, వల్లభునిశేఖర్,చిట్టూరికృష్ణ, కేసరి గంగరాజు, కావలినాని, సోమరాజుదుర్గభవాని, పతివాడిపద్మ, సంబంధితశాఖఅధికారులు ఉన్నారు.

# నరసాపురం అబివృద్ధి కన్నా ఎమ్మెల్యే అవినీతే ఎక్కువ



## మాజీ ఎమ్మెల్యే బండారు ఆరోపణలు
## ప్రజల నుండి దోచుకున్న సొమ్ముతో ఎమ్మెల్యే ప్రసాదరాజు ఇల్లు ఆధునీకరణ
## ఏటి గట్టు పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** ఏటి గట్టు పనులకు ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు బినామీని ఏర్పాటు చేసుకుని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఆరోపించారు. శనివారం ఆయన రాయపేట కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఏటుగట్టు కొట్టుకుపోవటానికి ప్రసాదరాజ అవినీతి కారణమని, దీనికి బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. నాసిరకం రాళ్ళను వాడటం వల్లే ఏటిగట్టు కొట్టుకుపోతుందని అన్నారు. ఆగస్ట్ లో గవర్నర్ నుండి సబ్ కలెక్టర్ వరకు అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని అన్నారు. ఈ అవినీతిలో పనుల్లో అధికారులు ఎమ్మెల్యేతో కుమ్మక్కు అయిపోయారని అన్నారు. రాళ్ళ నాణ్యత పై సమర్పించినది బోగస్ క్వాలిటీ సర్టిఫికేట్ అని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో తిరస్కరించిన క్వారీ నుండి రాళ్లు వాడారు అని అన్నారు. గత వారం ఆచంట వచ్చిన మా అధినాయకుడు ఏటిగట్టు అవినీతి పై మాట్లాడి వారం కూడా గడవక ముందే ఈ సంఘటన జరిగిందని అన్నారు. భీమవరం. ఎమ్మెల్యే జిల్లా కేంద్రం కోసం మంత్రి పదవి వదులుకున్నారని స్వయానా ముఖ్యమంత్రి చెప్పారని అన్నారు. నరసాపురం అభివృద్ధి కన్నా ఎమ్మెల్యే కు తన వ్యక్తిగత లబ్దే ముఖ్యమని ఈ సందర్భంగా ప్రజలకు తెలిసిందని అన్నారు. నరసాపురం అభివృద్ధి కోసం రూ. 3,197.54 కోట్ల పనులకు సీఎం శంకుస్థాపన చేసి 14 నెలలు గడిచిన కనీసం ఒక్క పని కూడా మొదలు కాలేదని అన్నారు. ఈ పనులపై ఎమ్మెల్యే కనీసం శంకుస్థాపన చేసిన శిలా ఫలకాలు అయిన ప్రజలకు చూపించగలరా అని మాజీ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ నెల 20 లోపు ఎమ్మెల్యే ఏటిగట్టు పనుల అవినీతిపై స్పందించక పోతే 21 నుండి ప్రజా ఉద్యమం చేపడతామని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు హెచ్చరించారు. భోగి రోజు వైసిపి ప్రభుత్వం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసామని చూపిస్తున్న పత్రాలు భోగి మంటల్లో వేసే కార్యక్రమం చేపట్టి నరసాపురం మోసగాడిని సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు పిలుపునిచ్చారు.

# పెంటపాడు వెలమ యువజన సంఘం సంక్రాంతి సంబరాలలో డిప్యూటీ సీఎం కొట్టు

**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు వెలమ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ పాల్గొన్నారు. భోగిమంట వేశారు. ముగ్గుల పోటీలను తిలకించారు. గంగిరెద్దు విన్యాసాలను తిలకించారు. పిల్లలకు భోగి పండ్లు వేశారు. చిన్నారుల కోలాటం ప్రదర్శనను చూశారు. ఎంతో కోలాహలంగా సాగిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి కొట్టు స్వయంగా పాల్గొని అందరిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోగి మంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసులు, గంగిరెద్దు, భోగి పళ్ళు, ఇవన్నీ సంక్రాంతి శోభను తీసుకు వస్తాయన్నారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబింబం అన్నారు. హిందుత్వం మతం కాదని, మనిషి జీవన విధానం అని పేర్కొన్నారు. హిందూ ధర్మాన్ని, సంస్కృతిని, సాంప్రదాయాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ధార్మిక పరిషత్ ఆధ్వర్యంలో ధర్మ ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. హిందూ ధర్మం గొప్పదనాన్ని చాటి చెప్పడానికి సనాతన ధర్మం, సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి దేవాదాయ శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, వైస్ చైర్మన్ చోడగిరి చినబాబు, ఎంపీపీ దాసరి హైమావతి, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్ రావు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు నల్లిమిల్లి గాంధీ రెడ్డి, పెంటపాడు ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, దేవాబత్తుల బేబీ, దర్శిపర్రు సొసైటీ చైర్మన్ గుండుమోగుల సాంబయ్య,



డి సి సి బి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, మాజీ జడ్పిటిసి కిలపర్తి వెంకట్రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ జామి కృష్ణ, బండారు వెంకట్రావు, ఏఎంసీ డైరెక్టర్ సలుమూరి సూర్య ప్రకాష్, వైకాపా సీనియర్ నాయకులు నల్లిమిల్లి అంజిరెడ్డి, పెంటపాడు వైకాపా ప్రెసిడెంట్ కే.శివకరణ్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ కర్రి వరహాలు రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ కొవ్వూరి విజయభాస్కర్ రెడ్డి, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చీకటిమిల్లి మంగరాజు, రావిపాడు సొసైటీ చైర్మన్ కైగాల గణపతి, సీనియర్ నాయకులు మునగాల బాబ్జి, బొద్దాని శ్రీనివాస్, పడాల చిరంజీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాల వైపు వెళ్ళవద్దు

**ఏలూరు,మేజర్ న్యూస్:** సంక్రాంతి పండుగ వంటి సందర్భంలో యువత చెడు వ్యసనాల వైపు మరలకుండా తెలుగు సంస్కృతి కాపాడే విధంగా అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని ఏలూరు ఎమ్మార్వో పి.సోమశేఖర్ పిలుపు ఇచ్చారు. డివైఎఫ్ఐ,ఎస్ఎఫ్ఐ ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఏలూరులో జిల్లా ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వి ఠాగూర్ రాజా అధ్యక్షత వహించగా పి.సోమశేఖర్ మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగ సందర్భంగా ప్రజా సంఘాలు ఈ విధంగా ఆటల పోటీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. 35 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాల్లో నిర్వహిస్తున్నారంటే వారి కృషిపట్టుదలకు అభినందనలు తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.హైమావతి మాట్లాడుతూ కొందరు రాజకీయ ప్రతినిధులు సంక్రాంతి అంటే కోడిపందాలు పేకాట గుండాట వంటిజోదంక్రీడలనుప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో పట్టణాలలో ముఖ్యంగా యువత వీటి బారిన పడుతున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు ఆర్బిటర్ డి. లక్ష్మణరావు, కృష్ణవేణి తదితరులు మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా వచ్చిన చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో మన ఊరు మన ఆట



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ ఆధ్వర్యంలోమన ఊరు మన ఆట కార్యక్రమాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర మహిళలు బొమ్మిడి సునీత, పోలిశెట్టి నళిని, తోటఅరుణ,వలవల సావిత్రి, పిప్పళ్ల సుప్రజ, బొమ్మిడివిశాలి, మోటుపల్లి కిరణ్మయి,జడ్డుస్వాతి,వర్ధినేని పద్మావతి, కటికిరెడ్డి సింధు,కొప్పాడి మీన గార్ల పర్యవేక్షణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలిచిన వారికి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బొమ్మిడి నాయకర్‌బహుమతులు అందజేశారు. అనంతరం భోగి మంటలు వేసి సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయంలో ఇంతటి ఘనమైన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరం అని ఆనందంవ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సేవలు అభినందనీయం

### రాష్ట్ర ప్రెసిడెంట్ నాగ బుజ్జి



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా పేద ప్రజలకు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు అభినంద నీయమని ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ , క్రిస్టియన్ మైనారిటీ జిల్లా జాయింట్ సెక్రెటరీ రొక్కాల నాగ బుజ్జి అన్నారు. ఇటీవలే నియమితులైన క్రిస్టియన్ మైనారిటీ జిల్లా జాయింట్ సెక్రెటరీ రొక్కాల నాగ బుజ్జిని శనివారం పారుపల్లి యేసు రత్నం అధ్యక్షతన ఆచంట బైబిల్ కాలేజీ కమిటీ విద్యార్థులు సన్మానించారు. ఆదర్శ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ నాగ బుజ్జి స్వచ్ఛందంగా ప్రజలకు చేస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొట్టి బాబురావు , జయప్రకాష్, బాలరాజు, సత్యానందం, గజ్జరపు రమేష్ , బాలరాజు , జీవరత్నం , జాన్ మోషే , రాజేష్ , తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా రాజ్ కుమార్ నియామకం




**ఏలూరు,మేజర్ న్యూస్ :** న్యాయవాది, ప్రముఖ సంఘ సేవకుడు, కాంగ్రెస్ నాయకుడు ఉప్పె రాజ్ కుమార్‌ను ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా నియమిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు ఉత్తర్వులు జారీ చేసారు. రాజనాల రామ్ మోహన రావు ను ఏలూరు జిల్లా అధ్యక్షులుగాను 29 మందితో గూడిన జిల్లా కాంగ్రెస్ కమిటీని రుద్ర రాజు నియమించారు. ఆ కమిటీ లో రాజ్ కుమార్‌కు జిల్లా కార్య దర్శి హోదా లభించింది. ఉప్పె రాజ్ కుమార్ చింతలపూడి నియోజక వర్గం లోని లింగపాలెం మండలం అన్నపనేని వారిగూడెం పంచాయితీ పరిధిలోని గణపవారిగూడెం గ్రామానికి చెందిన వారు. ఈయన కాంగ్రెస్ అనుబంధ విభాగాలైన యువజన కాంగ్రెస్‌లో మండల,జిల్లా స్థాయిలో బాధ్యతలు నిర్వహించారు. 2013లో గా లీగల్ సెల్ లోను బాధ్యతలు నిర్వహించారు. రాజ్ కుమార్ సామాజిక కార్య కర్తగా డౌన్‌ట్రాడన్ వెల్‌ఫేర్ సోసైటీ అనే స్వచ్ఛంద సేవ సంస్థను స్థాపించి చింతలపూడి నియోజక వర్గంలో పలు గ్రామలో మహిళా స్వయం సహాయక సంఘాలు,యువజన సంఘాలు, రైతు మిత్ర గ్రూపులను పెద్ద మొత్తం లో ఏర్పాటు చేసి వారి అభి వృద్ధికి విశేషంగా కృషి చేసారు. తనను జిల్లా కాంగ్రెస్ కమిటీ లో కార్యదర్శి గా స్థానం కల్పించినందుకు అధ్యక్షులు రుద్ర రాజుకి, కిసాస్ కాంగ్రెస్ అధ్యక్షులు గురునాధరావు కి ఏలూరు జిల్లా ఇంచార్జ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, జిల్లా కాంగ్రెస్ అధ్యకులు రామ్ మోహనరావు రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

## అత్తమామల వేధింపులు భరించ లేక

# తోడికోడళ్ళు ఆత్మహత్య


### విజయవాడలో కృష్ణా నదిలో ఒకరి మృతదేహం లభ్యం
### మరొకరి కోసం గాలింపు చర్యలు



**పెదవేగి, మేజర్ న్యూస్:** అత్తమామల వేధింపులు భరించలేక ఇద్దరు తోడుకోడళ్ళు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెదవేగి మండలం పినకడమి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే భర్త పాలపాటి శ్రీనివాస్ భార్య పాలపాటి రూపాదేవి (రాటాలు) వీరికి ఒక కుమార్తె ఇద్దరు కుమారులు, రెండో కుమారుడు పాలపాటి సాయి శివ భార్య పాలపాటి స్వాతి వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు రెండు కుటుంబాలు ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా అత్తమామలకి తోడు కోడళ్ళకి గొడవలు కావడంతో మనస్థాపానికి గురైన తోడుకోడళ్ళు శుక్రవారంమధ్యాహ్నంఇంటి నుండి వెళ్లిపోయారు. విజయవాడ కృష్ణా నదిలోకి దూకితోడికోడళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. పండిట్ నెహ్రూ బస్టాండ్ సిటీటెర్మినల్ గంగోత్రి హోటల్ సమీపంలోని బందరు కాలువలో మృతదేహం తేలాడుతుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. చిన్న కోడలు పాలపాటి స్వాతి (30) మృతదేహాన్ని కృష్ణలంకపోలీసులు బయటకు తీసి పోస్టుమార్టానికి తరలించారు. మరొకరి కోసంగాలింపుచర్యలు చేపడుతున్నట్లు పోలీసులు వెల్లడించారు. విషయం తెలుసుకున్న బంధువులు పినకడిమి గ్రామంలో అత్తామామల ఇంటిపై దాడికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని అదుపులోకి తీసుకున్నారు.


## భూ యాజమాన్య హక్కుల చట్టం కాపీలు భోగిమంటలలో వేయండి

### రైతులకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భూ యాజమాన్య హక్కుల చట్టం (ల్యాండ్ టైటలింగ్ యాక్ట్) కాపీలను భోగిమంటలలో వేసి దగ్ధం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ రైతులకు పిలుపునిచ్చింది. శనివారం స్థానిక అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నిమ్మగడ్డ నర్సింహా,జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంబానీ,ఆదానీ వంటి కార్పొరేట్లకు రైతుల భూములను కట్టబెట్టేందుకే ఈచట్టం ఉపయోగపడుతుందన్నారు. రైతుల హక్కులను హరించి వేసే భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలలో ఈ చట్ట ప్రతులను భోగిమంటలలో వేసి దగ్ధం చేసి రైతులు తమ నిరసన తెలియజేయాలని కోరారు.

## ఆగిరిపల్లిలో తెలంగాణ మద్యం లభ్యం,వ్యక్తి అరెస్ట్



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి గ్రామానికి చెందిన దాసరి వినోద్ అనే వ్యక్తి వద్దనుండి తెలంగాణ మద్యం కొనుగోలు చేసి,పరసా ప్రసాద్ శనివారం అమ్ముతున్నట్లు సమాచారంతో అతనిని అదుపులో తీసుకొనగా ,అతని వద్ద నుండి 240 క్వాటర్ బాటిల్స్, 84 ఫుల్ బాటిల్స్,మొత్తం 324 బాటిల్స్, వాటి విలువ ఒక లక్ష ఇరవై వెలు రూపాయల మద్యం స్వాదీన పర్చుకొన్నాట్లు ఆగిరిపల్లి ఎస్సై నెంబర్ చంటిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముద్దాయి వరప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని, నుజివీడు కోర్ట్ నందు హాజరు పర్చినట్లు ఎస్ ఐ తెలిపారు.